క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యేను కలిసిన అసోసియేషన్ సభ్యులు

భూపాలపల్లి అర్బన్ : భూపాలపల్లి, గణపురం మండలాల బొగ్గు లారీ యజమానుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ది కాకతీయ ఖని లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కలిసి సమస్యల గోడును వెళ్లబోసుకున్నారు. రెండు మండలాల అసోసియేషన్ల మధ్య ఉన్నటువంటి ఒప్పంద ప్రకారం కొనసాగించాలని కోరారు. రెండు మూడు రోజుల్లో ఇరువర్గాలతో మాట్లాడి నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు రాజేందర్, ప్రతాప్‌రెడ్డి, రాంరెడ్డి, అశోక్, రాజు, వేణుగోపాల్, రవీందర్, దశరథంలు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు

భూపాలపల్లి అర్బన్: జిల్లా ప్రధాన ఆస్పత్రిలోని టీ హబ్(డయాగ్నోస్టిక్)లో డాటా ఎంట్రీ ఆపరేటర్ నియామకంలో అక్రమాలు జరిగినట్లు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. 15 రోజుల క్రితం విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి నుంచి మెరిట్ లిస్టు విడుదల చేశారు. ఈ లిస్టులో ముందుస్థానంలో ఉన్న వారికి కాకుండా మార్కుల శాతం తక్కువ ఉన్నవారికి ఉద్యోగం కల్పించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో జరిగిన అనేక ఉద్యోగ నియామకాల్లో కూడా ఇటువంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. కొంత మంది దళారులు ముడుపులు తీసుకుంటూ నిబంధనలు పాటించకుండానే ఉద్యోగాలు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. గత నియమాకాల్లో జరిగిన అక్రమాలపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అధికారుల్లో మార్పు రావడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీహబ్ డీఈఓ నియామకంపై మల్హర్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన మూడెత్తుల సతీష్ అధికారులను ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెబుతూ ఎవరికి చెప్పినా భయపడేది లేదని సమాధానం ఇచ్చినట్లు సతీష్ ప్రకటనలో తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మహాముత్తారం: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మంగళవారం ఒకరు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ప్రేమ్‌నగర్‌కు చెందిన లావుడ్య కిషన్‌నాయక్(45) సొంత పనులపై వారం క్రితం ద్విచక్రవాహనంపై కనుకునూర్‌వెల్లి వస్తుండగా మార్గమధ్యలోని పెగడపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలయ్యాడు. కుటుంబసభ్యులు ముందుగా వరంగల్ అక్కడ నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

ముగిసిన 'పది' పరీక్షలు

టేకుమట్ల/రేగొండ: టేకుమట్ల, రేగొండ మండలాల్లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు ముగిసినట్లు ఎంఈఓలు కొడెపాక రఘుపతి, వేల్పుల ప్రభాకర్‌లు మంగళవారం తెలిపారు.

నేడు రుణాల లబ్ధిదారుల ఎంపిక

మొగుళ్లపల్లి: మైనారిటీ వెల్ఫేర్ సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపిక బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వ హించనున్నట్లు ఎంపీడీఓ క్రిష్ణవేణి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు మధ్యాహ్నం ఒంటి గంటకు సంబంధిత పత్రాలు ఆన్‌లైన్ అప్లికేషన్ ఫాం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కులం, ఆదాయం, పుట్టిన తేదీ, తదితర పత్రాలను వెంట తీసుకురావాలన్నారు.

క్రీడా స్థలం కేటాయింపు



స్థల పత్రాన్ని అందజేస్తున్న తహసీల్దార్ సుమన్

చిట్యాల: మండల కేంద్రంలో మెగా క్రీడామైదానం ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించారు. మంగళవారం జిల్లా స్పోర్ట్స్ అధికారిని సునీతకు కేటాయించిన స్థల పత్రాన్ని తహసీల్దార్ సుమన్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

పూలే బాటలో పయనిద్దాం

మొగుళ్లపల్లి: సమాజంలోని స్త్రీ, పురుషులు సమానమేనని కులమతాలకు అతీతంగా అందరికి సమానంగా విద్య అందాలని బానిసత్వంపై చైతన్యం రగిలించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలేనని సర్పంచ్ మోటె ధర్మారావు అన్నారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ యువజన సంఘం, సమాచార ప్రచార సమితి, సమాచార హక్కు చట్టం, ఎంజేపీ పాఠశాలలో వేర్వేరుగా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎంపీటీసీ, వనిత పున్నంచందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఎంపీడీఓ క్రిష్ణవేణి, ఎంపీఓ శ్రీనివాసరావు, ఏపీఓ కుమారస్వామి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ కార్యాలయ, ఈజీఎస్ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: సమాజానికి చదువుతో వెలుగు నింపిన మహాత్మ జ్యోతిరావ్‌పూలే బాటలో పయనించాలని ఎంపీపీ రాణిబాయి అన్నారు. మండల కేంద్రంలోని పూలే జయంతి ఉత్సవాలు బీసీ సంఘం నాయకుడు తిరుపతి ఆధ్వర్యంలో జరుగగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజానికి జ్యోతిరావ్‌పూలే, అతని భార్య సావిత్రిబాయిపూలే చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, మాజీ సర్పంచ్ కోట రాజబాపు, పంచాయతీ పారిశుధ్యం స్థాయి సంఘం కన్వీనర్ రామయ్య, బీసీ సంఘం సీనియర్ మండల నాయకులు శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మహేష్, దళిత ప్రజా సంఘాల నాయకులు శివరాజ్, సాంబయ్య, లక్ష్మణ్, సురేష్, దుర్గయ్య, సమ్మయ్య, రాజశేఖర్, రవీందర్, మల్లేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పూలేచిత్రపటం వద్ద నివాళులర్పిస్తూ..

మల్హర్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావ్‌పూలే అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని తాడిచర్లలో ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నరేష్, నాయకులు పూలమాలవేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో ఇందారపు వెంకటేష్, ఇందారపు శ్యామ్, గజ్జెల ఓదెలు, ఇందారపు మల్లేష్, సురేష్, రమేష్, రాహుల్, నిఖిల్ పాల్గొన్నారు.

చిట్యాల: దేశంలోని ప్రతి ఒక్కరు అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ప్రతి ఒక్కరికీ విద్యను అందించేందుకు కృషి చేస్తూ వారి హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే అని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య, సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణ చందర్‌రావు లు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పూలే 196వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కట్కూరి నరేందర్, బొడ్డు ప్రభాకర్, గుర్రపు రాజేందర్, జన్నే యుగేందర్, గురుకుంట్ల కిరణ్ , గొల్కొండ సురేష్, ఎస్. రాజేందర్, ఎన్, సమ్మయ్య, జి.రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల : పూలే జయంతి వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

మహాముత్తారం: మండలకేంద్రంలో మాలమహానాడు ఆధ్వర్యంలో మంగళవారం జయంతి వేడుకలు నిర్వహించారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పక్కల రాజబాపు పూలేచిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లుఅర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

చిట్యాల: మండల కేంద్రంలో దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్ మహారాజ్, జిల్లా కోశాధికారి పుల్ల అశోక్‌మహారాజ్, మండల అధ్యక్షుడు శీలపాక నాగరాజు మహారాజ్, నాయకులు అల్లం రవీందర్, పాండ్రాల స్వామి, రవీందర్‌గౌడ్, కుమార్‌యాదవ్, శంకర్‌రావు, రమణాచారి, రత్నాకర్‌రెడ్డి, రాజేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారం: జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేస్తున్న మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు



చిట్యాల : పూలే చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

టేకుమట్ల(రేగొండ): పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని రేగొండ మండలంలోని రామన్నగూడెం తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాలలో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, ఆయన ఆశయాలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువజన నాయకులు పాల్గొన్నారు.

కాటారం: మండల పరిషత్ కార్యాలయం, బీఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, బీఎస్పీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుగుల రాజన్న మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనం అనే రుగ్మతలను పారద్రోలడానికి జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిబా పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మంత్రి మధు, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేశ్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్, బీఎస్పీ నాయకులు రాజబాబు, వెంకట్, బీరెల్లి మహేశ్, జాడి భాస్కర్, నాని, కాంగ్రెస్ నాయకులు అశోక్, విక్రమ్ పాల్గొన్నారు.

అడుగు జాడల్లో నడవాలి



భూపాలపల్లి రూరల్ : బీజేపీ అధ్వర్యంలో,

భూపాలపల్లి రూరల్: మహాత్మాజ్యోతిరావ్ పూలే అడుగు జాడల్లో నడవాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం పాటుపడిన పూలే అందరికి ఆదర్శప్రాయుడని, బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ అన్నారు. పూలే జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, వివిధకుల సంఘాలు, పార్టీల కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.



మహదేవపూర్ : పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ



మల్హర్: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నరేష్



చిట్యాల: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న పూర్ణచందర్‌రావు



కాటారం : నివాళులర్పిస్తున్న ఎంపీపీ సమ్మయ్య

'కంటి వెలుగు' ను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సిద్దంకి భాస్కర్ కోరారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కంటి చూపు సమస్యతో బాధపడుతున్న ప్రజలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు చేసి అద్దాలు అందిస్తుందని అన్నారు. అలాగే అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేసి మందులు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భుక్యా సుజాత రాజు నాయక్, క్యాంప్ మెడికల్ ఆఫీసర్స్ రాజకుమారి, రవికాంత్, డీఈఓ రహీంపాషా, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఏఎన్ఎం లావణ్య, ఆశ వర్కర్లు సిద్దంకి పద్మ, అజ్మీర విజయ, సుమలత, గ్రామస్తులు నందునాయక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ భాస్కర్

గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం



కమిటీ సభ్యులకు నియామక పత్రాన్ని అందజేస్తున్న సతీష్‌గౌడ్

టేకుమట్ల: గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం సాధ్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు.మంగళవారం మండలంలోని కుందనపల్లిలో నూతన కమిటీని నియమించారు. అధ్యక్షులుగా పంజాల రవి, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం శంకర్, ఉపాధ్యక్షులుగా ఆరకొండ రాజేశం, కోశాధికారి నడిగోటి రమేష్, కార్యదర్శి మాడుగుల సదయ్య, కార్యవర్గ సభ్యులు సంపత్, హనుమంతరావు, కొమురయ్య, తిరుపతి, రమేష్, సదయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం సతీష్‌గౌడ్ మాట్లాడుతూ రా నున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

టేకుమట్ల: గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కోరారు. మంగళవారం రేగొండ మండలంలోని దమ్మన్నపేటలో మేము సైతంలో భాగంగా సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లోని కూడళ్లలో, రద్దీ ప్రాంతంలో, గ్రామ ప్రారంభం, చివరలోసీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోకి వచ్చి అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు పాల్పడే వ్యక్తులను సులభంగా గుర్తించవచ్చని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సర్పంచ్ శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ ఐలీ శ్రీధర్‌గౌడ్‌లు విరాళాన్ని ఎస్సైకి అందించారు. దీంతో గ్రామస్తులు, వ్యాపారులు. ట్రాక్టర్ ఓనర్లు అందించిన విరాళాల మొత్తం రూ. 84వేలు సేకరించినట్లు తెలిపారు. త్వరలోనే గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ, వ్యాపారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై శ్రీకాంత్‌రెడ్డికి విరాళం ఇస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి

చిట్యాల: ఈనెల 15న వరంగల్‌లో నిర్వహించ తలపెట్టిన నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ పేపర్లు లీకేజీ చేసి నిరుద్యోగుల జీవితాలతోని చెలగాటమాడుతుందన్నారు. అసలైన అర్హులకు ఉద్యోగాలు రాకుండా అడ్డుకొని వారి జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, కంచ కుమారస్వామి, సీనియర్ నాయకులు గుండ సురేష్, సీనియర్ నాయకులు సదానందం, మండల ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు, భూత్ అధ్యక్షులు తిరుపతి, తిరుపతి, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ చింతల రాజేందర్, కల్వచర్ల కిషోర్ పాల్గొన్నారు.

అజ్ఞాత వ్యక్తులకు సహకరించొద్దు



మద్దిమడుగులో యువకులతో మాట్లాడుతున్న ఎస్సై

మహాముత్తారం: గూడెంలోకి నిషేధిత మావోయిస్టులు వస్తే సహకరించొద్దని స్థానిక ఎస్సై సుధాకర్ గుత్తికోయలకు సూచించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం మండలంలోని సింగారం గ్రామపరిధిలోని మద్దిమడుగులో గుత్తికోయలతో మాట్లాడారు. ముందుగా పిల్లలకు తినుబండారాలను అందజేశారు. అనంతరం గుత్తికోయలకు మావోయిస్టులవల్ల జరగే నష్టాల గురించి వివరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనపిస్తే పోలీసులకు సమాచారం అందిచాలని సూచించారు. ఎస్సై వెంట సీఆర్పీఫ్, సివిల్ పోలీసులు ఉన్నారు.

సన్‌వ్యాలీ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని సన్‌వ్యాలీ పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో కిండర్‌గార్డెన్ ముగించుకొని 1వ తరగతిలో అడుగు పెతున్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మైనాల సురేష్, ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై అభినందించారు. ప్రతిభ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి భవిష్యత్తులో పై చదువుల్లో విజయం సాధించాలని సూచించారు.

కట్కూరి నరేందర్‌కు సన్మానం

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన కట్కూరి నరేందర్ జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, నాయకులు జన్నె యుగేందర్, నేరెళ్ల సమ్మయ్య, గుర్రం తిరుపతి, సరిగొమ్ముల రాజేందర్, గుర్రపు రాజమౌళి, మొలుగూరి కుమార్, కట్కూరి రమేష్, పాల్గొన్నారు.



కట్కూరి నరేందర్‌ను సన్మానిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

బీఆర్ఎస్‌ను గద్దె దించడమే లక్ష్యం

● బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి

మొగుళ్లపల్లి: నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణను కేసీఆర్ కుటుంబం కబ్జా చేసి..అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలను బానిసలుగా మార్చుతున్న బీఆర్ఎస్‌ను గద్దె దింపడమే లక్ష్యంగా బీజేపీ సైనికులు పోరాడాలని పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి యాదవ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీలో మంత్రి కేటీఆర్ హస్తం ఉందని, వెంటనే ప్రశ్నపత్రాల లీకేజీ దొంగలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేస్తున్న పోరాటానికి విద్యార్థి, యువకుల నుంచి మద్దతు పెరుగుతుండడంతో విద్యార్థి యువకుల దృష్టిని మరల్చేందుకు సీఎం కేసీఆర్ కుట్రలు చేస్తున్నాడన్నారు. ఈనెల 15న 30 లక్షల మందితో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో నిరుద్యోగుల మిలియన్ మార్చ్ కార్యక్రమానికి యువతీ, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి అన్నం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కుమ్మరి సారయ్య, మత్స్య సెల్ జిల్లా కన్వీనర్ లోకులబోయిన తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి సాయిలు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మోరె వేణుగోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బల్గూరి కిషన్‌రావు, యువమోర్చా నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

17 నుంచి విద్యుత్ ఉద్యోగుల సమ్మె సైరన్

మొగుళ్లపల్లి: తెలంగాణ స్టేట్ పవర్ జాయింట్ యాక్షన్ కమిటీ నేతృత్వంలో తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధన కోసం ఈ నెల 17 నుంచి విద్యుత్ ఉద్యోగుల సమ్మె సైరన్ పోస్టర్‌ను మంగళవారం టీఎస్‌పీఈ జేఏసీ జిల్లా కో చైర్మన్ కట్ల సద య్య, డివిజన్ అధ్యక్షుడు జక్కు రాజేందర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 23 వేల మంది ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని, ఈపీఎఫ్ టు జీపీఎఫ్ అమలు చేయాలని వేతన సవరణ కనీసం 25 శాతం అమలు చేయాలని, అన్‌మ్యాండ్ కార్మికులను ఎస్పీడీసీఎల్‌లో పర్మనెంట్ చేశారే కానీ.. ఎన్పీడీసీఎల్‌లో పీఎఫ్ లేదని సాకుతో పర్మినెంట్ చేయలేదన్నారు., తక్షణమే అన్ మ్యాండ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని మిగతా పీస్ రేట్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిఎడల ఈ నెల 17 ఉదయం నుండి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ప్రమోద్, సబ్ ఇంజనీర్ హరీష్, విద్యుత్ కార్మికులు నిమ్మల మల్లేశం, విష్ణు, మహేందర్ రెడ్డి, రమేష్, కిరణ్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యుత్ ఉద్యోగులు